News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :147 | ఖమ్మం | శనివారం, జూలై 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# రాజాసింగ్ వేటు?

## అనర్హత వేటు పడుతుందా..?

### ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్న రాష్ట్ర నేతలు

## హిందుత్వం కోసమే పనిచేస్తా

మూడు సార్లు టికెట్ ఇచ్చిన బీజేపీకి ధన్యవాదాలు
రాజీనామా ఆమోదించిన జేపీ నడ్డాకు కృతజ్ఞతలు
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ట్వీట్

వివరాలు 2లో..

హైదరాబాద్: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ జాతీయ నాయకత్వం అంగీకరించింది. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాలతో కూడాన లేఖను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ విడుదల చేశారు. ఆయన శాసన సభ్యత్వంపైనా వేటు వేసేలా స్పీకర్ కు లేఖ రాయాలని పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన రాజకీయ భవితవ్యం ఏమిటన్నది హాట్ టాపిక్ గా మారింది. గత నెల 30న బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వచ్చిన ఆయన తాను బరిలో నిలువకుండా కొందరు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన ఎమ్మెల్యే కావడంతో రాజీనామా లేఖను జాతీయ నాయకత్వానికి పంపారు. 11 రోజుల తర్వాత బీజేపీ జాతీయ నాయకత్వం రాజీనామాను అంగీకరించింది.

- అనర్హత వేటు కోసం స్పీకర్ కు లేఖ రాసే యోచనలో పార్టీ
- ప్రస్తుతం అమర్ నాథ్ యాత్రలో ఎమ్మెల్యే రాజాసింగ్
- హాట్ టాపిక్ గా గోషామహల్ ఎమ్మెల్యే రాజకీయ భవితవ్యం

# అమెరికాతో తెలుగు ప్రజల బంధం ఎంతో బలమైంది

## అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తాజ్ కృష్ణ హోటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు
- కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి
- భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: అమెరికా తెలంగాణల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలపడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ కాన్సూల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ శుక్రవారం (జూలై 11) ఇచ్చిన దౌత్యపరమైన విందులో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. అమెరికా –తెలంగాణల మధ్య వాణిజ్యపరమైన సంబంధాలు మరింత మెరుగుపరచడానికి తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. తెలంగాణను 2035 నాటికి 1ట్రిలియన్ డాలర్, అలాగే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ దార్శనికతతో పని చేస్తున్నామని వివరిస్తూ అందుకు అమెరికన్ల మద్దతు కావాలని కోరారు. "అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రపంచంలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రపంచం ముందు అమెరికా అనేక సానుకూలతలను ప్రదర్శించింది. ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, నిరంతరం ఆవిష్కరణలతో ప్రపంచ దృక్కోణాన్ని మార్చింది. ఎల్లప్పుడూ బలమైన దేశంగా.. అనేక అంశాల్లో సానుకూల

వివరాలు 2లో..

## కర్ణాటక తరహాలో మా ప్రభుత్వంలో పవర్ షేరింగ్ లేదు

### కర్ణాటక తరహాలో తెలంగాణలో పవర్ షేరింగ్ ఉందా?



- కర్ణాటక తరహాలో పవర్ షేరింగ్ లేదన్న మల్లు భట్టి విక్రమార్క
- బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని మండిపాటు

వివరాలు 2లో..

దిల్లీ: కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. "భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ

## తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీకి ముహూర్తం ఖరారు



హైదరాబాద్: తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీకి ముహూర్తం ఖరారైంది. ఈనెల 14న తుంగతుర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా 11.30లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. త్వరలో పంపిణీ చేయనున్న వాటితో కలిపి రేషన్‌కార్డుల సంఖ్య 94,72,422కి చేరనుంది. మొత్తంగా 3.14కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది.

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు



- వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?: పవన్ కల్యాణ్
- హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు
- హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హిందీ దేశ భాష అని వెల్లడి
- హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## సనాతన ధర్మం కోసం ప్రజలు కలిసికట్టుగా ఉండాలి



తిరుమల: సనాతన ధర్మం కోసం ప్రజలు కలిసికట్టుగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్టు కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని కేంద్రమంత్రి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలను తితిదే రక్షించాలని కోరారు. పురాతన

వివరాలు 2లో..

## నాదేమీ లేదు.. అంతా ఆ ముఠా నడిపించేది


- ఉల్లంఘనలపై ఎప్పటికప్పుడు మెమోలు ఇచ్చేవాణ్ని
- వాటిని ఎవరూ లెక్కచేసేవారు కాదు
- సిట్ విచారణలో విశ్రాంత ఐఏఎస్ అధికారి రజత్‌భార్గవ వెల్లడి!



'ఏపీ స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ (ఏపీఎస్‌బీసీఎల్) కేంద్రంగా చోటుచేసుకున్న ఉల్లంఘనలపై ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ.. అప్పటి ఎండీకి మెమోలు జారీ చేసేవాణ్ని.. వాటిని ఎవరూ లెక్క చేసేవారు కాదు. నా చేతుల్లో ఏమీ ఉండేది కాదు. అంతా ఆ ముఠాయే నడిపించేది' అని వైకాపా హయాంలో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా

వివరాలు 2లో..

## ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని ఆ సినిమాలో చూపించారు



దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

- ప్రపంచ జనాభా దినోత్సవంపై అమరావతిలో సమ్మిట్
- హాజరైన సీఎం చంద్రబాబు
- జనాభా పెరగాలని పిలుపు

వివరాలు 2లో..

# ఎమ్మెల్యే రాజాసింగ్ దారెటు..? అనర్హత వేటు పడుతుందా..?

**వాట్ నెక్స్ట్**

బీజేపీ జాతీయ నాయకత్వం రాజీనామాను ఆమోదించడంతో ఎమ్మెల్యే రాజాసింగ్ ఏ పార్టీలో చేరబోతున్నారనే చర్చ మొదలైంది. శివసేనతో టచ్ లో ఉన్నట్టు చర్చ జరుగుతోంది. తాను హిందుత్వ ఎజెండాను వదలబోనని పదే పదే చెప్తున్న రాజాసింగ్.. బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఆ ఎజెండాతో పనిచేసే శివసేనలోనే చేరుతారనే చర్చ విస్తృతంగా ఉంది. లేదా బీజేపీ కేంద్ర నాయకత్వంతో మాట్లాడి మళ్లీ పార్టీలో జాయిన్ అయ్యేందుకు ప్రయత్నిస్తారనే చర్చ కూడా మరో వైపు ఉంది. రాజాసింగ్ ప్రస్తుతం అమర్ నాథ్ యాత్రలో ఉన్నారు. అక్కడి నుంచి వచ్చాక ఏదైనా కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

**వేటు పడుతుందా..?**

రాజాసింగ్ ప్రస్తుతం బీజేపీ తరపున గోషామహల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆయన పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ రాజీనామాను ఆమోదించినందున ఆయన స్పీకర్ ఫార్మాట్ లో తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తేనే ఉప ఎన్నిక వస్తుందని సమాచారం. ఒక వేళ ఆయన రాజీనామా చేయని పక్షంలో బీజేపీ నాయకత్వం స్పీకర్ కు ఫిర్యాదు చేస్తుంది. అప్పుడు స్పీకర్ తీసుకునే నిర్ణయంపై రాజాసింగ్ శాసన సభ్యత్వం ఆధారపడి ఉంటుంది. గోషామహల్ సెగ్మెంట్ కు ఉప ఎన్నిక అంత ఈజీ కాదనేది విశ్లేషకుల మాట.

# ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని ఆ సినిమాలో చూపించారు

నాడు ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారని, ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారని వివరించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి**

ఒకప్పుడు జనాభా పెద్ద సమమ్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు.

**మన బలం మానవ వనరులు**

ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది.

**యువశక్తి తగ్గి... వృద్ధులు పెరుగుతున్నారు**

ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది.

**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు**

జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవీఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లులు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు.

**ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు**

జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్లల్లి కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి... రానురాను అవి కనుమరుగవుతున్నాయి. గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కిరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు... అని చంద్రబాబు వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాదేమీ లేదు.. అంతా ఆ ముఠా నడిపించేది

పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ.. సిట్ అధికారులతో చెప్పినట్లు సమాచారం. ఈ కేసులో కీలకమైన ఆయన్ను సిట్ శుక్రవారం విచారించింది. మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకూ దాదాపు 8 గంటల పాటు 100కు పైగా ప్రశ్నలు అడిగింది.

'ఇంత భారీ కుంభకోణం జరుగుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఎవరి ఆదేశాలకు తలొగ్గారు?' అనే కోణంలో ప్రశ్నించి వివరాలు రాబట్టింది. కొన్నింటికి సూటిగా సమాధానాలిచ్చిన రజత్‌భార్గవ మరికొన్నింటికి మాత్రం తప్పించుకునే రీతిలో జవాబులిచ్చినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలు, వాటికి ఆయన చెప్పిన సమాధానాల వివరాలివి.

మీ నిర్లక్ష్యం వల్ల ఖజానాకు రూ.200 కోట్ల నష్టం!

'మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీలకు చెల్లింపులు చేసేటప్పుడు ఏపీఎస్‌బీసీఎల్ పొందే రాయితీ విధానంలో ఎందుకు పదేపదే మార్పులు తీసుకొచ్చారు?' అని అడగ్గా ఆయన దానికి సరైన సమాధానం చెప్పలేదని తెలిసింది. 'ఎక్సైజ్ శాఖ జారీ చేసిన జీవోకు విరుద్ధంగా ఏపీఎస్‌బీసీఎల్ మద్యం సరఫరా కంపెనీల నుంచి తక్కువ రాయితీ పొందుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు?' అని అడగ్గా.. దాని అమలు బాధ్యత తనది కాదని, ఏపీఎస్‌బీసీఎల్ చూడాలని చెప్పారు.

మీ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.200 కోట్ల నష్టం వాటిల్లింది కదా? అని అడగ్గా దానికి బాధ్యులైన వారిని ఆ వివరాలు అడగాలని సమాధానమిచ్చినట్లు సమాచారం. వైకాపా మద్యం ముఠాకు మేలు కలిగించేలా రజత్‌భార్గవ జారీ చేసిన కొన్ని జీవోలు, మెమోలను చూపించి అందులోని అంశాల ఆధారంగా సిట్ అధికారులు ప్రశ్నించారు. ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. శనివారం కూడా ఆయన్ను విచారించే అవకాశముంది.

**నాకేంటి సంబంధం?**

'కొత్తగా ఏర్పాటైన మద్యం సరఫరా కంపెనీలకు తొలుత 10 వేల కేసుల కంటే ఎక్కువ సరఫరా ఆర్డర్లు ఇవ్వకూడదనే నిబంధన ఉల్లంఘిస్తుంటే మీరు ఎందుకు పట్టించుకోలేదు' అని అడగ్గా అవన్నీ ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ పరిధిలోని అంశాలని, తాను చూడనని రజత్‌భార్గవ చెప్పినట్లు సమాచారం. 'ఎవరి ఆదేశాల మేరకు ఏపీఎస్‌బీసీఎల్‌లోని కీలకమైన ఎంఐఎస్ సెక్షన్‌లో ఎ.అనూష అనే మహిళను డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా నియమిస్తూ మెమో ఇచ్చారు' అని అడగ్గా అప్పట్లో ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి వ్యక్తుల ఆదేశాల మేరకు ఆ మెమో ఇచ్చానని చెప్పినట్లు సమాచారం. ఆమె రాజ్ కెసిరెడ్డి ముఠాకు మద్యం విక్రయాల డేటా పంపుతుంటే.. ఎందుకు ఆమెను తొలగించలేదు? అని అడగ్గా.. ఆమె ఎండీ నియంత్రణలో పని చేసేవారని, ఈ విషయాలేవీ తన దృష్టికి రాలేదని తప్పించుకునేలా సమాధానాలిచ్చినట్లు తెలిసింది.

# అమ్మో.. కేర్‌టేకర్

విజయవాడలో దారుణం చోటుచేసుకుంది. 67 ఏళ్ల విశ్రాంత ఇంజినీర్‌కు తన 92 ఏళ్ల తల్లిని చూసుకోవడం ఇబ్బంది కావడంతో ఐదు రోజుల కిందట ఓ మహిళను కేర్‌టేకర్‌గా నియమించుకున్నారు. గురువారం అర్ధరాత్రి విశ్రాంత ఇంజినీర్ మృతి చెందడం, బీరువాలోని నగదు, ఆస్తిపత్రాలతోపాటు కేర్ టేకర్ కనిపించకపోవడంతో ఆమెపైనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ ఎన్టీఆర్ కాలనీకి చెందిన బి.వెంకటరామారావు(67) ఆర్‌అండ్‌బీలో ఇంజినీర్‌గా పనిచేసి ఉద్యోగవిరమణ పొందారు. ఆయన భార్య కొన్నేళ్ల కిందట మరణించారు. పిల్లలకు పెళ్లిళ్లయ్యాయి. రామారావు తన 92 ఏళ్ల తల్లి సరస్వతితో కలిసి విజయవాడ ఎన్టీఆర్ కాలనీలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి రామారావు హత్యకు గురయ్యారు.

వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో సరస్వతిని చూసుకునే కేర్‌టేకర్ మానేయడంతో ఐదు రోజుల కిందట అనూష అనే మహిళను తెలిసిన బ్రోకర్ ద్వారా కేర్‌టేకర్‌గా నియమించుకున్నారు. అనూష రోజూ సరస్వతి గదిలో పడుకునేది. గురువారం రాత్రి మాత్రం హాల్‌లో పడుకుంది. అర్ధరాత్రి 1.30 సమయంలో సరస్వతికి మెలకువ వచ్చింది. కుమారుడి గది తలుపులు తెరిచి, లైట్లు వేసి ఉండడం



గమనించి వచ్చి చూడగా మంచంపై పడి ఉన్నారు. ఎంత పిలిచినా లేవలేదు. రామారావు శరీరంపై కారం చల్లి ఉంది. అనూష ఇంట్లో లేదు. దీంతో పక్కింటివారిని లేపగా వారు వచ్చి, రామారావు మృతిచెందినట్లు గమనించి పోలీసులకు తెలిపారు.

**ప్రత్యేక బృందాలతో గాలింపు**

తెలంగాణ రాష్ట్రం సిద్దిపేటకు చెందిన అనూషకు వివాహమవ్వగా భర్తకు దూరంగా ఉంటోంది. ఈ ఏడాది మే నెలలో ఖమ్మం జిల్లాకు చెందిన ఉపేంద్రతో కలిసి గుంటూరు జిల్లా నులకపేటలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఐదు రోజుల కిందట రామారావు ఇంట్లో కేర్‌టేకర్‌గా చేరిన అనూష గురువారం మధ్యాహ్నం ఇంట్లోంచి వెళ్లి రాత్రి 8 గంటలకు తిరిగొచ్చింది. అర్ధరాత్రి 12.30 సమయంలో మరోవ్యక్తి రామారావు ఇంటికి వచ్చినట్లు, అరగంట తర్వాత ఆటోలో వెళ్లిపోయినట్లు పోలీసులు గుర్తించారు. వారిద్దరూ కలిసి రామారావు ముఖంపై దిండుతో అదిమి ఊపిరాడకుండా చేసి చంపేసి ఉంటారని, అతను మృతిచెందినట్లు నిర్ధారించుకున్నాక బీరువాలోని రూ.90 వేల నగదు, చీరలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు తీసుకుని పరారైనట్లు అనుమానిస్తున్నారు.అక్కడ నుంచి ఆటోలో నులకపేట వెళ్లి.. పది నిమిషాల్లో ఇంట్లో కొన్ని వస్తువులు తీసుకుని వెళ్లిపోయారు. విజయవాడలో వారిద్దరూ తిరుపతి బస్సు ఎక్కినట్లు సీసీ ఫుటేజ్‌లో గుర్తించారు. సెంట్రల్ ఏసీపీ దామోదర్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలతో అనూష, ఉపేంద్ర కోసం గాలిస్తున్నారు. బీరువాలోని ఆస్తిపత్రాలు దొంగిలించడం అనుమనాలకు తావిస్తోంది. రామారావుతో ఎవరికైనా ఆస్తి వివాదాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అనూష ఫోన్‌కాల్స్ ఆధారంగా ఆమే నిందితురాలిగా పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో "ఏ మేరా జహా" అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు.

హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# సనాతన ధర్మం కోసం ప్రజలు కలిసికట్టుగా ఉండాలి

- మొదటి పేజి తరువాయి

ఆలయాలను గుర్తించి అభివృద్ధికి నిధులివ్వాలన్నారు. తెలంగాణలోని కొండగట్టు, కరీంనగర్, వేములవాడ, ఇల్లంతకుంట రామాలయాలను అభివృద్ధి చేయాలని తితిదే ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. తితిదే ఉద్యోగుల్లో వెయ్యిమందికి పైగా అన్యమతస్థులు ఉన్నారని, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తితిదే ఏ ఒక్కరి ఆస్తి కాదని.. హిందువులది మాత్రమేనని బండి సంజయ్ అన్నారు.

# కర్ణాటక తరహాలో మా ప్రభుత్వంలో పవర్ షేరింగ్ లేదు

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# అమెరికాతో తెలుగు ప్రజల బంధం ఎంతో బలమైంది

- మొదటి పేజి తరువాయి

పరిష్కారాలు చూపించడంలో అమెరికా స్ఫూర్తిని ప్రదర్శించింది. అమెరికా స్ఫూర్తికి తెలంగాణ స్ఫూర్తికి మధ్య ఎంతో సారూప్యత ఉంది. స్నేహ బంధాన్ని కోరుకోవడమే కాకుండా దాన్ని మరింత పటిష్టపరుచుకోవడం తెలంగాణ ప్రత్యేకత" అని అన్నారు సీఎం రేవంత్. 2008లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైందని గుర్తు చేశారు. స్వాతంత్రానంతరం భారతదేశంలో ప్రారంభించబడిన మొట్టమొదటి యూఎస్ దౌత్య కార్యాలయం ఇదే కావడం గమనార్హమన్నారు. భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో అమెరికా ఎప్పుడూ నిబద్ధతని ప్రదర్శించిందని కొనియాడారు. అమెరికాతో తెలుగు ప్రజలకు ఉన్న స్నేహపూర్వకమైన బంధం ఎంతో బలమైందని, అమెరికాలో తెలుగు భాష వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఎంతో మంది ఇక్కడి విద్యార్థులు తమ కలలను నెరవేర్చుకోవడానికి అమెరికా వెళుతున్నారన్నారు. హైదరాబాద్ కాన్సూల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ రెండు సంస్కృతుల మధ్య, ప్రజల మధ్య, అలాగే, వాణిజ్యపరమైన సంబంధాలను పటిష్టపరచడంలో, ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఐటీ, ఫార్మా, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, ఏరోస్పేస్ వంటి రంగాలకు చెందిన దాదాపు 200 అమెరికా కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా ప్రస్తుతం పనిచేస్తున్నాయని తెలిపారు. జాతీయ స్థాయిలో పరస్పర విశ్వాసం, విలువల ఆధారంగా అమెరికా - భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని చెప్పారు. హైదరాబాద్ మరింత పురోభివృద్ధి సాధించాలని, అమెరికాలోని అత్యుత్తమైన వాటిని తెలంగాణకు తీసుకొస్తారని నేను ఆశిస్తున్నానని.. ఈ వేడుకలకు థీమ్‌గా నిర్దేశించిన కోణంలో చెప్పాలంటే.. "ఒక్కటిగా ఉంటే.. మరింత పటిష్టంగా.." ఎదగగలమని నేను విశ్వసిస్తున్నానని అన్నారు.

# తెలంగాణలో మరో 18 దత్తత కేంద్రాలు, 2 బాలల సంరక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

● ఫైల్ పై సంతకం చేసిన మంత్రి సీతక్క

సి కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరో 18 ప్రత్యేక దత్తత కేంద్రాలు (%ూాూాం%), 2 బాలల సంరక్షణ కేంద్రాలు (చిల్డ్రన్ హోమ్స్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పూర్తి కాగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆ ఫైల్‌పై శుక్రవారం నాడు సంతకం చేశారు. సీఎం ఆమోదం లభించిన వెంటనే ఈ కేంద్రాల ఏర్పాటుకు అధికారిక ప్రక్రియ ప్రారంభమవుతుంది.

తెలంగాణలో శిశు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అనాథలు లేదా తల్లిదండ్రులు వదిలి వేసిన పిల్లలను దత్తత కేంద్రాల్లో సంరక్షిస్తూ, వారికి అన్ని అవసరాలను అందించడంతో పాటు, నిబంధనల ప్రకారం దత్తత ఇచ్చే ప్రక్రియను చేపడుతోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో 15 జిల్లాల్లో 17 దత్తత కేంద్రాలు ఉన్నాయి. వీటికి అదనంగా 18 కొత్త కేంద్రాల ఏర్పాటుతో మొత్తం దత్తత కేంద్రాల సంఖ్య 35కి చేరనుంది. పిల్లల అక్రమ విక్రయాలు, అనధికార దత్తతలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. దీనికి కొనసాగింపుగా దత్తత కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఈ ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటయ్యే కేంద్రాల నిర్వహణ, పిల్లల బాగోగుల కోసం ఏటా రూ. 5.44 కోట్లు ఖర్చు అవుతాని తెలంగాణ ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసింది. అందులో



60 శాతం (రూ. 3.26 కోట్లు) కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం (రూ. 2.17 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ఈ కేంద్రాల్లో సేవలందించేందుకు 228 మంది సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించనున్నారు. ముఖ్యమంత్రి సంతకం అనంతరం ఈ ప్రాజెక్టు అమలు ప్రారంభమవుతుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని నిరాశ్రయ పిల్లల భద్రతకు, దత్తత ప్రక్రియ పారదర్శకతకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

## మోత్కుపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజి జెడ్పిటీసి పూర్ణ చందర్ రాజు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : మోత్కుపల్లి నర్సింహులు మాజీ మంత్రివర్యులు గారికి ఈ రోజు యాదగిరిగుట్ట లో ఆత్మకూరు మాజీ జెడ్పిటీసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు , రైతు నాయకులు మామిడి అంజిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ద

## మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్యనారాయణ కి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అభినందనలు

● గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



సికే న్యూస్ ప్రతినిధి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భారత న్యాయ వ్యవస్థలోనే సంచలన తీర్పు....!

● ఎఫ్ ఐ ఆర్ దశలోనే కేసు కొట్టేసిన తెలంగాణ హైకోర్టు.....

● న్యాయవాది బీ.వీ కార్తీక్ పై నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 11, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ చరిత్ర లోనే మొదటిసారిగా ఎఫ్ఐఆర్ దశలో ఉన్న కేసును కొట్టివేస్తూ సంచలన తీర్పును ఇచ్చింది. వివరాల్లోకెళ్తే భరణి వెంకట్ కార్తీక్ అనే న్యాయవాది పై వివాహితైన ఒక మహిళ 2025 ఫిబ్రవరిలో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సదరు బీవీ కార్తీక్ పై భద్రాచలం పోలీస్ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసినదే అట్టి కేసు ఉద్దేశపూర్వకంగా న్యాయవాదైనా కార్తీక్ పై పెట్టారని ఆరోపిస్తూ సదరు న్యాయవాది హైకోర్టును ఆశ్రయించగా బివి కార్తీక్ తరఫున హైకోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్ వాదనలు వినిపించగా పలు దఫాలుగా వాదోపవాదాలు కొనసాగిన అనంతరం సదరు మహిళ పెట్టిన కేసు తప్పుడు కేసు అని భావించి గురువారం తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ న్యాయవాది కార్తీక్ గా కొనసాగిన ఈ కేసు ఎఫ్ ఐ ఆర్ దశలోనే కొట్టివేసి సంచల తీర్పు ఇవ్వడంతో వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు కేసులు బనాయించే వారికి గుణపాఠంగా నిలుస్తుందని ఇటువంటి కేసులలో అంతిమంగా న్యాయం గెలిచి తీరుతుందని పలువురు అభిప్రాయపడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్థిక సహాయం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 11.యాదాద్రి భువనగిరి జిల్లా:-వలిగొండ మండల్:- ఈ రోజున పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన కర్రె రామకృష్ణ పెద్ద కుమారుడు కర్రె హరేంద్ర గారు మరణించారు , వారి యొక్కకుటుంబ సభ్యులకి (%ూజీ=% ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో (5000 వేల రూపాయలు ) అందజేశారు.. గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు

## బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై హర్షం వ్యక్తం చేసిన బుడ్డ భాగ్యరాజ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు



జులై 11 ( సీ కే న్యూస్) చేగుంట :తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని బుడ్డ భాగ్యరాజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.

నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు

కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మరియు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలి.

● అదనపు కలెక్టర్ విద్యా చందన.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 11, వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మండలంలోని పలు గ్రామాలను సందర్శించి వన మహోత్సవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

ఈ పర్యటనలో భాగంగా మైలవరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అదే గ్రామం లో రైతు లక్ష్మీనరసు పొలంలో మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ మునగ మొక్కను నాటి ప్రారంభం చేశారు.

తర్వాత మైలారం గ్రామంలోని జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మునగ, వెలగా, ఉసిరి మొక్కలను నాటి విద్యార్థులలో పర్యావరణం పై మరియు ఔషధ మొక్కల పై అవగాహన కల్పించాలని అన్నారు.

పాఠశాల ఆవరణంలో నిర్మించిన "కమ్యూనిటీ మ్యాజిక్ సోక్ పిట్" ను



పరిశీలించి, శుభ్రత పట్ల అవగాహన కల్పించే విధంగా దీనిని వినియోగించు కోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పోషకాహారం, వృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మైలవరం గ్రామ పంచాయతీ పరిధి లోని నర్సరీను మరియు గట్టుమల్ల నర్సరీలను సందర్శించిన ఆమె మొక్కల లభ్యతను పరిశీలించారు. ఆయా నర్సరీల్లో వివిధ రకాల మొక్కల నిల్వలు, పంపిణీ విధానాలు, మొక్కల ఆరోగ్యం తదితర అంశాలను సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్ మేనేజర్ రాజు, ఏపీవో, ఈసీ, టి ఏ, ఎఫ్ ఏ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



సి కె న్యూస్ ప్రతినిధి:విద్యార్థులు ఆరోగ్యవంతంగా వుంటేనే ఉన్నత చదువులలో రాణించడానికి సాధ్యమవుతుందని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల అధ్యక్షురాలు నిష్ఠాశర్మ అన్నారు.

పాఠశాల అధ్యక్షురాలు చొరవ తీసుకుని పేద విద్యార్థులకు వైద్య సమస్యలు రాకుండా రోగాల బారిన పడకుండా పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే సంకల్పంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ బి స్వర్ణ కుమారి, డాక్టర్ కె రాజశేఖర్ గౌడ్, డాక్టర్ పరుచూరి వెంకటేశ్వర్రావు, డాక్టర్ బి సీతారాం, డాక్టర్ కె శ్రీధర్ గౌడ్, డాక్టర్ జి భార్గవ్, డాక్టర్ ఎం నాగేశ్వర్ రావు, డాక్టర్ సోహైల్, డాక్టర్ ఎన్ వేణు మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూరాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, కంటి, దంత, గుండెకు సంబంధమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం, కంటి సమస్యలున్నట్లు గుర్తించిన విద్యార్థులందరికీ మరోసారి కంటి పరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు వెల్లడించారు.

విద్యార్థులు ఎత్తుకు తగ్గట్టు బరువు ఉండాలని, ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో ఏ ఆర్ ఏ సి పి సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## వలిగొండ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జి జలంధర్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 11.మండల నూతన ఎంపీడీవోగా జి జలంధర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఆయన రాకను ఎంపీఓ కేదారి ఈశ్వర్ మరియు పంచాయతీ కార్యదర్శులు స్వాగతిస్తూ ఆయనకు శాలువా వేసి ఘనంగా సన్మానించారు జనగామ జిల్లా లింగాల గణపురంలో వీధులు నిర్వహించిన జలంధర్ రెడ్డి సాధారణ బదిలీలలో భాగంగా వలిగొండకు వచ్చినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకందరికీ కూడా నేను సుపరిచితుడేనని అన్నారు వీధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్ పాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మనమందరం వీధుల్లో ఆలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలన్నారు ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఇళ్లను కట్టుకుంటే 5 లక్షలలో పూర్తవుతుందని తెలిపారు

# మెగా ఆధార్ క్యాంపు ద్వారా 3,700కి పైగా ఆధార్ సమస్యలకు పరిష్కారం.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందన పొందాయి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా వేలాది మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యల ను పరిష్కరించు కున్నారని అన్నారు.

మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా మొత్తం కొత్త నమోదులు %-% 489, వయోవృద్ధుల సేవలు %-% 45, వికలాంగుల నమోదు %-% 12, ట్రాన్స్జెండర్ నమోదు - 1, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు - 602, జనన తేదీ సవరణలు (డేట్ ఆఫ్ బర్త్ లిమిట్ కేసెస్) %-% 5, ఆధార్ రద్దు కేసులు%-% 2 సాధారణ ఎంక్వయిరీలు %-% సుమారు 50 మరియు మొత్తం - 3,772 సమస్యల ను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపకు పదివేలకు పైగా ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించారు. చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించ బడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయి అన్నారు. మండలాల వారీగా నిర్వహించే మెగా ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆధార సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ఈ మెగా ఆధార్ క్యాంపును విజయవంతం గా నిర్వహించడానికి సహకరించిన రాష్ట్ర యుఐడిఐ బృందం మరియు ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది మరియు ఐటీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.




# 42% బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం..

- రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం..
- బీసీలకు న్యాయం అభివృద్ధి పథంలో ముందడుగు.
- రైతు బిడ్డలకు కార్మిక కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం.
- 42% రిజర్వేషన్లు బీసీల చరిత్రలో నూతన దిశ..
- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,**
కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య సూచనల మేరకు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిన్న జరిగినటువంటి క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బీసీల పట్ల చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని బీసీలకు సామాజిక,ఆర్థిక రాజకీయంగా అభివృద్ధికి గట్టి పునాదిగా 42% రిజర్వేషన్ అమలు చేశారన్నారు..
ఈ నిర్ణయం బీసీ వర్గాల ప్రజలకు విద్యా ఉద్యోగాల్లో రాజకీయాల్లో న్యాయమైన ప్రాతినిధ్యం లభించేందు కు మార్గం సుగమం అన్నారు.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. రైతు బిడ్డలకు కార్మిక కుటుంబాలకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందనీ తెలిపారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు టైగర్ రేవంత్ రెడ్డి గారికి క్యాబినెట్ మంత్రులు అందరికీ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి బీసీ వర్గాల ప్రజల తరఫున అందరికి ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..
అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ప్రజా ప్రతినిధులకు బిసి వర్గాల నేతలకు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు గ్రామస్తులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ రహదారిపై పార్కింగ్ చేసిన లారీలకు ఫైన్



**సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్**
ఏటూర్ నాగారం ఏ ఎస్ పి. శివం ఉపాధ్యాయ సూచనల మేరకు టేకులగూడెం ఇసుక క్వారీకి లోడింగ్ కోసం వచ్చే లారీల వలన పార్కింగ్ స్థలం కానటువంటి రోడ్లపైన లారీల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేయడం తో జాతీయ రహదారి 163 పై కృష్ణాపురం నుండి పేరూరు గ్రామానికి వెళ్లే మధ్యలో ట్రాఫిక్ జామ్ అయ్యి పేరూరు, భద్రాచలం, వరంగల్, వెళ్లే ప్రయాణంకి ఆటంకం కలుగడంతో పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ తన సిబ్బంది తో ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.57,000 ఫైన్ వేసినట్లుగా ఎస్సై కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

# అపోలో కంపెనీ ట్యూబ్స్ కార్మికుల సమ్మె




**జులై 11 (సీ కే న్యూస్)చేగుంట** : చేగుంట మండలం వండియరం గ్రామ శివారులో ఉన్న అపోలో ట్యూబ్ పరిశ్రమలో నుంచి వస్తున్న కెమికల్ చుట్టుపక్కల ఉన్న రైతులతో ఆడుకుంటున్న కంపెనీ పట్టించుకోని అధికారులు ఐపీఎల్ అపోలోట్యూబ్స్ లిమిటెడ్ వడియారం కంపెనీలో యూనియన్ కార్మికులకు వేతన ఒప్పందం లో కంపెనీ యాజమాన్యం మొండివైఖరు వర్తిస్తుంది. లేబర్ కమిషనర్ ముందు ఎన్ని నోటీసులు పెట్టిన కూడా వేతన ఒప్పందం గురించి చర్చకు రాకుండా గత 15 నెలల నుండి 69 మంది కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇందుకు నిరసనగా గత నాలుగు రోజుల నుండి నల్ల బ్యాచిలు ధరిస్తూ కంపెనీ గేటు ముందు నినాదాలు చేస్తూ ఉన్న కూడా పట్టించుకోవడం లేదు. యాజమాన్యం రెండు విధాలుగా ఉంటుంది యూనియన్ లో ఉన్నవారికి ఒక విధంగా జీతం ఇస్తుంది. యూనియన్ లో లేని వారికి ఒక విధంగా జీతం ఇస్తున్నది. మరి కంపెనీలో చిన్న పిల్లలతో కూడా పని చేయిస్తున్నారు. ఈ కంపెనీ వల్ల చుట్టుపక్కల ఉన్న పొలాలలో యాసిడ్ వాటర్ వచ్చి పొలాలు చాలా ఖరాబ్ అవుతున్నాయి. రైతులు కూడా వచ్చి చాలాసార్లు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు కానీ వారికి కూడా న్యాయం జరగలేదు. కంపెనీ మేనేజ్మెంట్ నుండి ఎలాంటి స్పందన లేకపోవడం గోచనీయం దీనికి ప్రతిగా 69 మంది యూనియన్ కార్మికులు కలిసి నేటి నుండి శాంతియుతంగా కంపెనీల్లో ప్యూర్ డెన్లో పాల్గొనడం జరిగింది.దీనికైనా అపోలో కంపెనీ ట్యూబ్స్ మేనేజ్మెంట్ మా వేతన ఒప్పందం చేయడానికి ముందుకు రావాలి లేకపోతే మేము తర్వాత చేపట్టబోయే సమ్మెకు తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో
యూనియన్ జనరల్ సెక్రటరీ కే నర్సింలు, మరియు రాజ్ కుమార్, రామకృష్ణ, ఎన్ శ్రీనివాస్, చవాన్ సురేష్ ,కుమార్,నవీన్ యాదవ్, పెద్దకృష్ణ,సునీల్ పాస్వాన్, అర్ శ్రీను ,సత్యం మరియు కార్మికులు పాల్గొన్నారు

# ఎచ్చెర్ల లో దారుణ హత్యకు గురైన వైసీపీ కార్యకర్త గోపి



**శ్రీకాకుళం జిల్లా :ఎచ్చెర్ల నియోజకవర్గం సి కే న్యూస్** :శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎంపీపీ అనుచరుడైన సత్తారు గోపి దారుణ హత్య. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం లోని ఎచ్చెర్ల మండల ఎంపీపీ మొదలవలస చిరంజీవి ముఖ్య అనుచరుడు వైకాపా కార్యకర్త సత్తార్ గోపి దారుణ హత్యకు గురయ్యాడు. శుక్రవారం ఫరీద్ పేట గ్రామ జంక్షన్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గోపిని గుర్తుతెలియని వ్యక్తులు మాటు వేసి అతి దారుణంగా హత్య చేసి పరారయ్యారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎచ్చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పాత కక్షలే ఈ హత్యకు దారి తీసి ఉంటాయని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి - జిల్లా ప్రధాన కార్యదర్శి కె విక్రాంత్



**సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**
ములుగు జిల్లా వాజేడు మండలంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వాజేడు మండల పరిధిలోని ఏడుజర్లపల్లి పంచాయతీ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించి. నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు సమావేశంలో మాట్లాడుతూ.. . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి యువతను తీసుకువచ్చి పార్టీని మరింతగా బలపరిచి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం మోగించే విధంగా అందరూ కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు. ఏడుజర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బట్ట శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కొండ గొర్ల వెంకటేష్, కార్యదర్శి చెన్నం నవీన్, కోశాధికారి వాసం ఆదినారాయణఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు మాజీ సర్పంచ్ తల్లాడి ఆదినారాయణ, పార్టీ నాయకులు కన్నెబోయిన నరసింహారావు, చెన్నం మోహన్ రావు, చెన్నం సరబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్ ) జూలై 11:**ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ నాయకులు అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభ ఈ నెల 16న ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరుగుతుందని ఈ సభ కోసం ముద్రించిన ప్రచార వాల్పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్, పార్టీ జిల్లా నాయకులు గండి యాదన్న స్థూప ఆవిష్కరణ జెకే బస్టాప్ సెంటర్లో ఉంటుందని, అక్కడి నుండి ప్రదర్శనగా ఎల్లన్న భవన్ కి చేరుకొని అమరుడు కామ్రేడ్ ఎల్లన్న అమరుల స్థూపాన్ని ఆవిష్కరించుకొని అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రదీప్ సింగ్ ఠాగూర్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కార్యదర్శి వర్గ సభ్యురాలు రాయల రమ కేజీ రామచంద్రరావు కెచ్చల రంగారెడ్డి నాయిని రాజు తదితరులు ఈ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. విప్లవ అభిమానులు ప్రజలు ఈ ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పూణెమ్ కుమార్ పి వై యల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పార్టీ పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న టీయుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు కూనూరి వీరన్న కోశాధికారి శ్రీరామోజి శేషయ్య ఏరియా కమిటీ నాయకులు పిల్లి మల్లేష్ హమాలీ యూనియన్ అధ్యక్షులు ఎలేందర్ సందీప్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ వంశీ చంద్ రెడ్డిని కలిసిన నాయకులు తుమ్మలపల్లి రమేష్..

**తల్లాడ, జులై 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ వంశీచంద్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ కలిశారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో పాటు రమేష్ ఆయనను కలిసి పలు విషయాలు చర్చించారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాలు గెలిచే విధంగా కార్యకర్తలు సైనికుళ్ళ పని చేయాలని ఆయనను కలిసిన నాయకులకు సూచించారు.



# అంతరాష్ట్ర తెలంగాణ- ఛత్తీస్ గఢ్ రహదారి బంద్..

**ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్**




**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి : షేక్ రహీమ్**
గోదావరి వరద ఉప్పొంగిన నేపథ్యంలో మండల పరిధిలోని తెలంగాణ- ఛత్తీస్ గఢ్ సరిహద్దులోని టేకులగూడెం వద్ద 163 జాతీయ రహదారిని మూసివేసినట్లు పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. టేకులగూడెం వద్ద రేగుమాకువాగు పొంగి జాతీయ రహదారిపై నుంచి ప్రవహిస్తోందన్నారు. వరద ఉద్ధృతి తగ్గే వరకు స్థానికులు అటువైపు నుంచి ప్రయాణాలు చేయొద్దన్నారు. పోలీసుల సూచనలు పాటించాలని స్థానికులకు సూచించారు.

# ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషితో డబల్ బెడ్ రూమ్ ఇల్లుకు మౌలిక వసతులు పూర్తి ..

**జూలై 11 /తల్లాడ (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)**ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని రేజర్ల, యతాలకుంట, పినపాక గ్రామాల్లో నిర్మాణం పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లును సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి కృషి తో ప్రత్యేక శ్రద్ధతో మౌలిక వసతులు రోడ్లు, కరెంటు, డ్రైనేజి, మంచి నీటి సదుపాయాలు అన్ని పూర్తి చేశారు. గతంలో గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులను ఎంపిక జరిగిన సందర్భంగా ఆ లబ్ధిదారులకు ఇల్లు నెంబర్ వారీగా ఆయా లబ్ధిదారులకు కేటాయించాలి అని ఖమ్మం జిల్లా కలెక్టర్ తెలియజేసిన. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పేద వాడికి ఇల్లు అందించాలి అని గతంలో పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు మౌలిక వసతులు అధికారులు ద్వారా మాట్లాడి వారి ప్రత్యేక కృషి తో నిరుపేద లకు అందిస్తున్నందుకు లబ్ధిదారుల కుటుంబాల్లో ఎంతో సంతోషం. ఇది కేవలాం రాగమయి కృషి అని వారు ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో గెలవటం ప్రజలు కష్టాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించటం మా అదృష్టం అని లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమములో
కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్
కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, తల్లాడ ఆర్ ఐ



భాస్కరరావు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టులకు న్యాయం...

- రేణుక చౌదరి ప్రెస్ మీట్ లో హామీ తీసుకున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం..




సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:దశాబ్దాల జర్నలిస్టుల కల సాకారం కాబోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు రాబోతున్నాయి. శుక్రవారం ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవన్లో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ప్రెస్ మీట్ తర్వాత టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఆవుల శ్రీనివాస్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను రేణుక చౌదరి దృష్టికు తీసుకొని వెళ్లారు. దీంతో ఆమె జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య నాకు తెలుసు, రాబోయే రోజుల్లో డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పంపిణీ జరుగుతుందని ఆమె టీడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం కు హామీనిచ్చారు. రాష్ట్రంలో కీలక, సీనియర్ మంత్రులు ఖమ్మం జిల్లా నుంచి ఉన్నారు. వారి సహకారంతో జర్నలిస్టుల జీవిత కాల కల సాకారం అవుతుందని ఆమె భరోసానిచ్చారు

## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యం...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జూలై 15 నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి నివేదిక అందించాలి
- 100 శాతం విద్యార్థులకు ఆధార్ నెంబర్ జనరేట్ అయ్యేలా చూడాలి
- 95 శాతం పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా విద్యార్థుల హాజరు లక్ష్యంగా కృషి
- విద్యాశాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -11:

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా విద్యాశాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఎఫ్.ఆర్.ఎస్. అమలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు, ఎఫ్.ఎల్.ఎన్. పురోగతి తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యాశాఖపై ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, మౌళిక సదుపాయాల కల్పన, హెచ్ఆర్ పై పెట్టే ఖర్చుకు తగిన ఫలితం సాధించేలా పని చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లలకు మంచి విద్యా ప్రమాణాలు అందాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పంపిణీ చేసిన ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 15 నాటికి ప్రతి విద్యార్థికి రెండవ జత దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు.

పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలకు అవసరమైన వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల ఇండెంట్, ఇప్పటి వరకు మనం చేసిన పంపిణీ వివరాలు స్పష్టంగా నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.

పాఠశాలలో చేపట్టిన ఎన్రోల్ మెంట్, మౌళిక వసతుల కల్పన వివరాలు యూ.డి.ఐ.ఎస్.ఈ. లో మండల విద్యా శాఖ అధికారులు అప్ డేట్ చేయాలని అన్నారు. మండలాల వారీగా విద్యార్థులకు అవసరమైన బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు అప్ డేట్ యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు సి.ఎస్.సి. ద్వారా క్యాంపు పెట్టాలని అన్నారు.

జూలై 18 నుంచి మండల స్థాయిలో ఆధార్ అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని, ముందుగానే ఈ క్యాంపుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్ డేట్ అయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఆధార్ అప్ డేట్ చేసిన తర్వాత 100 శాతం అపార్ జనరేట్ చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో 71 శాతం ఎఫ్.ఆర్.ఎస్. (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా ఉపాధ్యాయుల, విద్యార్ధుల నమోదు జరుగుతుందని అన్నారు. జీరో ఎఫ్ఆర్ఎస్, లో అటెండెన్స్ ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లా వ్యాప్తంగా కనీసం 95 శాతం ఎఫ్.ఆర్.ఎస్. విద్యార్థుల హాజరు శాతం ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థులు పాఠశాలలకు 3 రోజులు రాని పక్షంలో పాఠశాల నుంచి ఫాలో అప్ చేయాలని అన్నారు. హెడ్ మాస్టర్ ప్రత్యేక చొరవ కారణంగా రాబోయే 7 రోజులలో ఎఫ్.ఆర్.ఎస్. గణనీయంగా పెరగాలని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌళిక వసతుల కల్పన పెండింగ్ పనులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి పనులు పూర్తయినట్లు హెడ్ మాస్టర్, ఎస్.ఎం.సి. చైర్మన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంతకాలు పెడితేనే పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుగుతాయని అన్నారు.

పాఠశాలలో పెండింగ్ ఉన్న మైనర్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మనం పెట్టే డబ్బులు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా హెడ్ మాస్టర్ పకడ్బందిగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. మన ఊరు మన బడి లో పెండింగ్ ఉన్న పెద్ద పనులు వివరాలతో రిపోర్ట్ అందించాలని అన్నారు.

ప్రతి విద్యార్థికి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అవసరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రతి నెల కాంప్లెక్స్ పరిధిలో విద్యా ప్రమాణాలు మెరుగుదలపై సమీక్షలు జరగాలని, దీనికి ప్రత్యేకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. పిల్లలు వర్క్ బుక్ ఉపయోగిస్తున్నారా లేదు చూడాలని అన్నారు. పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం రావాలని, అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు యుద్ధ ప్రాతిపదికన 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పదాలు చదవడం స్కిల్ పెంచడంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎఫ్.ఎల్.ఎన్. క్రింద ఖమ్మం జిల్లాలో పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్ డాక్యుమెంట్ చేస్తూ డిసెంబర్ నాటికి బుక్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి భవిత సెంటర్ లో అవసరమైన కనీస వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ , సీఎంఓ రాజశేఖర్, ఈఈ ఆర్ అండ్ బీ ఎం. పవార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించండి

- కొత్త కలెక్టర్ కు విన్నవించిన ఖమ్మం జర్నలిస్టులు
- సానుకులంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎంపి రేణుకచౌదరి, జిల్లాఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డిలకు కూడా మొరపెట్టుకున్న జర్నలిస్టులు



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:సదీర్ఘంగా పెండింగ్ లో ఉన్నఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఖమ్మం నగరంలోని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి విన్నవించారు. కొత్తగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఖమ్మం సెగ్మెంట్లో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ సమస్యపై కలెక్టర్ కు మెమోరాండంను సమర్పించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల ,రఘునాథపాలేం మండలం వివెకంటాయపాలేం రెవెన్యూగ్రామాల పరిధిలో పలు సర్వే నెంబర్లో23.02 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు కేటాయించిందని దీనికి అప్పటి ప్రభుత్వ క్యాబినెట్ అమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం జీవో నూ కూడా జరిచేసిందని ఈ లోగా ఎన్నికల కోడ్ రావడంతో అప్పట్లో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని కలెక్టర్ కు వివరించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని పలువురు జర్నలిస్టులు తమ అవేదనను కలెక్టర్ కు వివరించారు.హైద్రాబాద్ నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే దానిని కూడా ఖమ్మం జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి అనువయించి ఒక సాకుగా చూపిస్తూ పెండింగ్ లో పెట్టి నాన్చుతున్నారని,ఇది సి ఎం హామి క్రింద జారీ అయిన జీవో కనుక మరోసారి మా సమస్యను పరిష్కరించి ఖమ్మం సెగ్మెంట్లో ని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి క్రషి చేస్తామని,ఫైల్ ను తెప్పించుకొని స్టడి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు.

### రేణుకచౌదరి,వంశీచంద్ రెడ్డిలకు కూడా జర్నలిస్టుల వినతిపత్రాలు

ఖమ్మం అసెంబ్లీ నియోకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యపై శుక్రవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాజ్యసభ సభ్యురాలురేణుకచౌదరి,ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి లను కూడా ఖమ్మం జర్నలిస్టులు కలిసి వినతిపత్రాలను అందజేశారు.కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందిస్తామనే హామి ఇచ్చారని,గత ప్రభుత్వం జారీచేసిన జి వోను ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరింపజేయాలని జర్నలిస్టులు రేణుకచౌదరికి,వంశీచంద్ రెడ్డి లకు విన్నవించారు దీనికి తీవ్రంగా స్పందించి ఇరువురు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని ఒక్కొక్కటికి నెరవేర్చుకుంటూ వస్తున్నామని,జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను కూడా త్వరగా పరిష్కారం అయ్యేందుకు శాయశక్తులా క్రషి చేస్తామని హామి ఇచ్చారు.

పై కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,స్థంభాద్రి జర్నలిస్టుల హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి,సీనియర్ జర్నలిస్టు,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్ ,టియుడబ్ల్యుజె (ఐజెయు)నగర అధ్యక్ష కార్యదర్శులు మైసాపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,వివిధ సంఘాల నాయకులు జనార్దనాచారి,పసుపులేటి సత్యనారాయణ,కళ్యాణ్,హరీశ్ కొరికుప్పుల రాంబాబు, కళ్యాణ చక్రవర్తి,జగదీశ్, ఉపేందర్. రాము. రవి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలి
- సేంద్రియ మార్కెట్ ఏర్పాటుపై విస్తృత ప్రచారం కల్పించాలి
- సేంద్రియ మార్కెట్ నందు ప్లాస్టిక్ వాడకం నిషేధం
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి సీసీ రోడ్లు, డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సేంద్రీయ మార్కెట్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై- 11:

సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

మంత్రివర్యులు, శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు, కల్తీలేని పండ్లు, కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు ఒక స్టాల్ కేటాయించామని అన్నారు. రసాయనాలు, పురుగుల మందు వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని, వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని, అందరికీ ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ఆహారం అందుతుందని అన్నారు.

మన పూర్వీకులు సేంద్రియ సాగు ఉత్పత్తి పంటలు తినడం వల్ల చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి అన్నారు. వ్యవసాయ దిగుబడి పెంచాలని రసాయనాలు, ఎరువుల వాడకం పెరగడం వల్ల ఉత్పత్తి చేసే పంటలలో నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా ఎరువులు, రసాయనాలను తెలంగాణ వాడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఎరువుల వాడకం మనం చాలా తగ్గించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు.

ప్రస్తుతం మార్కెట్ లో సేంద్రీయ ఆహార పదార్థాలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఎరువులు, రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేసి ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా మార్కెట్లో వినియోగదారులకు అమ్ముకోవడం ద్వారా రైతులకు అధిక లాభం లభిస్తుందని అన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులు, వరదల బాధ, కోతుల బాధ ఈ పంటకు ఉండదని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండే పంటలను మనం సాగు చేయాలని అన్నారు. సేంద్రియ సాగు చేసే రైతులకు అవసరమైన సంపూర్ణ సహకారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలు కూడా ఇక్కడ విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.

దేశం మొత్తం మన రాష్ట్రంలో పండించిన పంట ఎగుమతి జరిగేలా చూడాలని అన్నారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని, మట్టికి తగిన విధంగా సాగు చేయాలని, అనవసర మందులు రసాయనాలు వాడవద్దని మంత్రి సూచించారు.

ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి చొరవ కారణంగా ఖమ్మం నగరంలో సేంద్రియ రైతు బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూసివేసిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రియ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు నేరుగా సేంద్రియ మార్కెట్ నందు రసాయనాలు, పురుగుల మందులు వాడకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని అన్నారు.

నగరంలో మొక్కలను నాటడం ద్వారా పచ్చని ఖమ్మం సాధ్యమవుతుందని, అదే విధంగా ప్రజలు సేంద్రియ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి వాడటం వల్ల మంచి ఆరోగ్యం పొందుతారని, ఇక్కడ టీ, కాఫీ నుంచి కూరగాయల వరకు అన్ని అవసరమైనవి దొరుకుతాయని అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ కార్పొరేషన్ లో గత సంవత్సరం కాలంగా మూతబడిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రీయ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ఈ మార్కెట్ ఉపయోగ పడుతుందని అన్నారు.

కార్పొరేటర్లు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల ద్వారా సేంద్రీయ మార్కెట్ ఏర్పాటుపై ప్రజలకు తెలిసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. సేంద్రియ మార్కెట్ లో నాణ్యమైన ఆహార పదార్థాలు దొరుకుతాయనే విశ్వాసం ప్రజలలో కల్పించాలని అన్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే రైతులు నేరుగా ఇక్కడ వచ్చి పంటలను అమ్ముకోవచ్చని, ఈ మార్కెట్ వల్ల వినియోగదారులకు సరసమైన ధరలకు పదార్థాలు దొరకడంతో పాటు రైతులకు కూడా మంచి లాభం వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు, ముత్తగూడెం సేంద్రీయ రైతు రామిరెడ్డి, కోయచలక సేంద్రీయ రైతు రామారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కంప్యూటర్ ర్యాండమైజేషన్ విధానం ద్వారా 67 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు
- చిరకాల కోరిక తీరినందున ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- యాతాలకుంట, రేజర్ల, పినపాకలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -11:పారదర్శకంగా లబ్దిదారులకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయింపు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం యాతాలకుంట, రేజర్ల, పినపాక లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి ఆదేశాల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అలాట్ మెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని అన్నారు. పైరవీలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు జరిగిందని అన్నారు.

67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పట్టాలను త్వరలో సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో, మంత్రి చేతుల మీదుగా అందిస్తామని అన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలోని యాతాలకుంటలో 40, రేజర్లలో 20, పినపాకలో 7 మొత్తం 67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇండ్లను కేటాయించామని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ జాబితా గ్రామంలో ప్రదర్శిస్తామని, జిల్లా వెబ్ సైట్ లో కూడా పెట్టడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా యాతలకుంట లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న సొంత ఇంటిని జిల్లా కలెక్టర్ వచ్చిన నెల రోజులలోనే సాకారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్, మూడు గ్రామాల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు 'గ్రీన్ పాస్ పోర్టులు'.. కూటమి వినూత్న కార్యక్రమం




ఏపీలో కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో మూడేళ్లలో కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంతో పాఠశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేసింది. గురువారం నిర్వహించిన మెగా పేటీఎంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్కను పంపిణీ చేయనుంది. ఆ మొక్కతోపాటు గ్రీన్ పాసుపోర్టు ఒకటి అందజేసింది. ఈ పాసుపోర్టులో విద్యార్థి వివరాలతోపాటు ఆ విద్యార్థికి అందజేసిన మొక్క పేరు, అది నాటిన ప్రదేశం, మూడు నెలలకు ఒకసారి దాని పురోగతిని నమోదు చేయాలని ఆదేశించింది.విద్యార్థులకు సామాజిక బాధ్యత అలవరడంతోపాటు పచ్చదనం పెరిగేలా ఈ పథకానికి రూపకల్పన చేసింది. మెగా పేటీఎం కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమైన ఉపాధ్యాయులు మొక్కలు పెంపకంపైనా వారితో చర్చించారు. 4వ తరగతి నుంచి ఆపై తరగతుల వారికి ఈ బాధ్యతను అప్పగించింది. విద్యార్థులు మొక్కలు పెంచడం ద్వారా ఐదు మార్కులు పొందనున్నారని ప్రభుత్వం తెలిపింది.విద్యార్థులు మొక్కలను ఎలా పెంచుతున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా గ్రీన్ కార్డులను తయారు చేయించిన ప్రభుత్వం వాటిపై ఉపాధ్యాయులు ఏటా రెండు సార్లు సంతకాలు చేయాలని సూచించింది. 'మొక్క పెరుగుదలతో నా ప్రయాణం' అనే క్యాప్షన్ తో తయారు చేసిన గ్రీన్ కార్డులు విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'అమ్మ పేరుతో ఒక మొక్క' స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు చెబుతున్నారు.

## 'కృతజ్ఞతలు'.. రాజీనామా ఆమోదంపై రాజాసింగ్ రియాక్షన్



బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి తాను చేసిన రాజీనామాను హైకమాండ్ ఆమోదించడం పట్ల.. తెలంగాణ కమలం పార్టీ నాయకు డు, ఫైర్‌బ్రాండ్, ఘోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. –కృతజ్ఞతలు – అంటూ.. ఆయన పోస్టు చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఆయన తన ఫ్యూచర్ ప్లాన్‌ను పేర్కొన్నారు. తాను హిందూత్వ కోసమే పుట్టానని.. తన చివరి శ్వాసవరకు కూడా హిందూత్వ కోసమే పనిచేస్తానని తెలిపారు. 11 సంవత్సరాల కిందట తొలిసారి తాను బీజేపీలో చేరానని.. అనేక ఇబ్బందులు పడ్డా.. హిందూత్వ కోసం పనిచేశానని రాజా సింగ్ తెలిపారు. పార్టీ తనకు మూడు సార్లు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చిందన్న ఆయన ఘోషా మహల్ ప్రజలు తనను మూడు సార్లూ గెలిపించారని.. పేర్కొన్నారు. తనకు మూడుసార్లు టికెట్ ఇవ్వడం పట్ల బీజేపీ జాతీయ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాను చేసిన రాజీనామాను ఆమోదించడం పట్ల తనకు బాధలేదన్నారు.అయితే.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలన్నదే తన లక్ష్యమని.. ఈక్రమంలో ఎంతో మంది కార్యకర్తలు..అలుపెరుగ కుండా పనిచేస్తున్నారని.. ఈ విషయాన్ని జాతీయ నాయకత్వానికి తెలియజేయాలన్న ఉద్దేశమే తనకు ఉందన్నారు. కానీ.. ఆ పనిచేయలేక పోయానన్నారు. తాను పదవుల కోసం.. అధికారం కోసం పార్టీని వదులు కోలేదని చెప్పారు. చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే పనిచేస్తానని తెలిపారు. తాను హిందువుగా పుట్టినందుకు.. ఆ సమాజం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు.

**ఇలాంటి ఫైర్ ఉంటుందా?**

రాష్ట్ర విభజన నేపథ్యంలో బీజేపీలో చేరిన రాజాసింగ్ అప్పటి వరకు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీ నాయకుడిగా వ్యవహరిం చారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో వరుస విజయాలు దక్కించుకున్నారు. ఒకానొక సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన ఒక్కరే బీజేపీ తరఫున విజయం సాధించారు. అయినా.. అసెంబ్లీలోబలమైన వాణి వినిపించారు. ఫైర్ బ్రాండ్ రాజకీయాలను బీజేపీకి పరిచయం చేసిన ఘనత కూడా ఆయనదే.అంతేకాదు.. విషయం ఏదైనా తనదైన శైలిలో విరుచుకుపడడం, ఏటికి ఎదురీడడం రాజా స్టయిల్. రాజకీయాల్లో నాయకులు ఎంతో మంది వస్తుంటారు..పోతుంటారు. పార్టీల్లోనూ అంతే. కానీ.. రాజాసింగ్ వంటి ముక్కుసూటి నాయకుడు.. ఫైర్ ఉన్న నేతలు లభించడమే కాదు.. వారిని తట్టుకోవడం కూడా.. పార్టీలకు కష్టమే!. ఇదే.. రాజా రాజకీయాలకు ఒకరకంగా ప్లస్ అయితే.. మరికొన్ని రకాలుగా మైనస్ అయిందనేది పరిశీలకులు చెబుతున్న మాట.

## ఐటీ, రియల్ ఎస్టేట్ బూమ్‌తో ఈ జిల్లాకు వలసల వెల్లువ

రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుండగా జిల్లా జనాభా గణనీయంగా పెరుగుతోంది. రాష్ట్రంలో పారిశ్రామికంగా, రియల్ ఎస్టేట్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాల్లో రంగారెడ్డి ముందు వరుసలో నిలుస్తోంది. ఇదే కారణంగా ఇక్కడ నివాసానికి వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువవుతోంది.


**2011 నుంచి ఇప్పటి దాకా జనాభా పెరుగుదల**

2011 జనాభా లెక్కల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో మొత్తం 24,46,265 మంది నివసించేవారు. వీరిలో 12,54,184 మంది పురుషులు కాగా, 11,92,081 మంది మహిళలు. కానీ ఆ తర్వాతి సంవత్సరాల్లో జిల్లా అభివృద్ధి చెందడం, ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల జనాభా విపరీతంగా పెరిగింది. 2023 నవంబర్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తాజా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 18 ఏళ్లు పైబడిన ఓటర్ల సంఖ్య ఏకంగా 35,23,219 కు చేరింది. ఇది చూసినప్పుడు మొత్తం జనాభా 48 లక్షల వరకు చేరిందని జనగణన నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వలసలతో వేగంగా పెరుగుతున్న జిల్లా**

హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్న ఈ జిల్లాలో ఐటీ కంపెనీలు, పరిశ్రమలు పెరిగాయి. దీంతో ఉద్యోగ అవకాశాల కోసం రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడకు వలస వస్తున్నారు. అంతేకాదు హౌసింగ్ ప్రాజెక్టులు, అపార్ట్‌మెంట్ల బూమ్ కారణంగా రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. ఇవన్నీ కలిసే జిల్లాలో జనాభా వేగంగా పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

# తప్పుకోవాలంటున్న ఆర్ఎస్ఎస్...మోడీ గురించేనా ?




రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ షార్ట్ కట్ లో ఆర్ఎస్ఎస్. వందేళ్ళ ఈ సంస్థకు ఎన్నో అంగాలు ఉన్నాయి అందులో రాజకీయ అంగమే బీజేపీ. బీజేపీ విధి విధానాలను శాసించేది ఆర్ఎస్ఎస్ అన్నది అంతా అంటారు. ఈ రోజున బీజేపీలో ఉన్న కీలక నాయకులు అంతా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే. ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్ షా, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్, తెలుగు నాట చూస్తే వెంకయ్యనాయుడు, కిషన్ రెడ్డి వంటి వారు అంతా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే. ఆర్ఎస్ఎస్ అంటే మార్గదర్శిగా బీజేపీ భావిస్తుంది. అలాంటి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఆయన కామెంట్స్ చేశారు. వయసు ఏడున్నర పదులు దాటితే ఆ నాయకులు ఇక విశ్రాంతి తీసుకోవాలని కొత్త వారిని బాధ్యతలు అప్పగించాలని మోహన్ భగవత్ అన్నారు.

మనకు ఎవరైనా 75 ఏళ్ళ వయసు వచ్చిందని శాలువా కప్పారు అంటే ఇక గౌరవంగా తప్పుకోమని అర్థమని కూడా ఆయన చెప్పారు. వయసు పెరిగాక రాజకీయ నాయకులు హుందాగా తప్పుకోవాలని ఇతరులకు దారి చూపించాలని ఆయన కోరారు.ఆయన ఈ విధంగా చేసిన కామెంట్స్ ఇపుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. ఎందుకంటే ఆయన జనరల్ గా అన్నా కూడా అందరి కంటే ఎక్కువగా బీజేపీకే అవి వర్తిస్తాయని అంటున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ గా ఆయన మార్గదర్శకత్వం చేసేది బీజేపీకే కాబట్టి ఆ పార్టీ నాయకులకే ఈ వ్యాఖ్యలు శిరోధార్యంగా ఉండాల్సి ఉంటుందని అన్నారు.

ఈఅ మోహన్ భగవత్ వ్యాఖ్యలను ఒక్కసారి పరిశీలిస్తే కనుక ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారా అంటూ అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. నరేంద్ర మోడీ ప్రస్తుతం వయసు 74 ఏళ్ళు. ఈ ఏడాది సెప్టెంబర్ 17తో ఆయనకు 75 ఏళ్ళు నిండుతాయి. అంటే ఆ ఏజ్ వచ్చాక స్వయంగా మోడీ ప్రధాని పీఠం నుంచి తప్పుకుని ఇతరులకు అది అప్పగించాలని పరోక్షంగా సూచించారా అన్న చర్చ అయితే సాగుతోంది.అయితే ఈ విషయంలో బీజేపీ నేతలు మాత్రం జనరల్ గా చేసిన వ్యాఖ్యలుగానే చూస్తున్నారు. ఇక బీజేపీలో చూస్తే చాలా మంది నాయకులను 75 ఏళ్ళు మీరారు అని లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయించకుండా గతంలో తప్పించారు అని గుర్తు చేస్తున్నారు. బీజేపీ ఈ రోజున ఈ రూపంలో ఉంది అంటే దానికి అన్ని విధాలుగా నారూ నీరూ పోసిన వరిష్ట నేత ఎల్ కే అద్వానీని 75 దాటారు అనే 2019లో లోక్ సభ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదని అంటున్నారు. అలాగే మరో సీనియర్ నేత బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షుడు అయిన మురళీ మనోహర్ జోషీ విషయంలోనూ పక్కన పెట్టారని అంటున్నారు.ఇలా చాలా మందిని వయసు కారణంగా పార్టీ సేవలకు దూరంగా ఉంచిన ఈ నిబంధన ఇపుడు బీజేపీలో నడుస్తోందా అంటే లేదని అన్న వారే ఎక్కువగా ఉన్నారు. మోడీతోనే బీజేపీ అన్నట్లుగా ఇపుడు పరిస్థితి ఉంది. ఒక విధంగా చెప్పాలీ అంటే మోడీయే బీజేపీ అన్నట్లుగా కూడా ఉందని అంటారు. దాంతో మోడీకి ఈ నిబంధన వర్తించదని అంటున్న వారూ ఉన్నారు. అంతే కాదు బీజేపీలో వయసు నిబంధన ఏదీ లేదని చెబుతున్నారు.

అయితే మోహన్ భగవత్ అన్నది మాత్రం అందరి గురించేనా లేక మోడీ గురించా అన్నది అయితే చర్చగా ఉంది. బీజేపీలో ఒకనాడు 75 ఏళ్ళ విధానం అమలు చేసి ఇపుడు కాదు మాకు లేదు అంటే దానిని సమర్ధించుకోవడమూ కష్టమే అని అంటున్నారు. మోడీ ఇప్పటికే మూడు సార్లు ప్రధానిగా ఉన్నారు.అయితే ఆయనకు ఈ టెర్మ్ లో అయితే మధ్యలో విరమించుకోవడం వంటిది ఉండకపోయినా 2029 నాటికి మాత్రం ఆయన ప్రధాని అభ్యర్థి కారు అన్నది చెప్పాలన్నదే ఈ వ్యాఖ్యల ఉద్దేశ్యమా అని కూడా విశ్లేషించేవారు ఉన్నారు. ఏది ఏమైనా మోడీ మరింత కాలం ప్రధానిగా ఉంటారని బీజేపీలో వాదన ఉంది. మోడీ ఎపుడు కావాలనుకుంటే అపుడే రాజకీయాల నుంచి తప్పుకుంటారని కూడా అంటున్నారు. ఇక చూస్తే కనుక బీజేపీకి ఆర్ఎస్ఎస్ కి ఏమైనా గ్యాప్ ఉందా లేదా అన్నది ఈ వ్యాఖ్యల తరువాత జరిగే పరిణామాల బట్టి అర్థం అవుతుందని కూడా అంటున్నారు.

# విదేశీ మీడియాకు అజిత్ దోవల్ సంచలన సవాల్... ఇది వేరే లెవెల్!




పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్ కు నష్టం కలిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ సీరియస్ గా స్పందించారు. ఇందులో భాగంగా... పాక్ దాడుల్లో భారత్ కు నష్టం కలిగిందని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు.

అవును... ఆపరేషన్ సిందూర్ భారతదేశానికి గర్వకారణమైన క్షణం అని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రశంసించారు. ఈ సమయంలో పాక్ చేసిన దాడుల్లో భారత్ కు నష్టం జరిగిందనే విదేశీ మీడియా నివేదికలను ఆయన తోసిపుచ్చారు. భారతీయ ఆస్తుల విధ్వంసం గురించి ఒక్క చిత్రాన్ని అయినా, కనీసం పగిలిన గాజు ముక్కనైనా చూపించాలని ఆయన సవాలు చేశారు.

తాజాగా ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో మాట్లాడిన అజిత్ ధోవల్... ఈ ఆపరేషన్ 23 నిమిషాల పాటు జరిగిందని.. సరిహద్దుల సమీపంలోనూ, సరిహద్దుకు దూరంగా పాకిస్తాన్ లోపల సరిగ్గా తొమ్మిది నిర్దేశించిన లక్ష్యాలను భారత సైన్యం ఛేదించిందని అన్నారు. దీనికోసం ఉపయోగించి స్వదేశీ పరిజ్ఞానం విషయంలోనూ తాము ఎంతో గర్వపడుతున్నామని అన్నారు.భారత సైన్యం జరిపిన దాడుల్లో పాకిస్థాన్ లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫోటోలు బయటకు వచ్చాయి కానీ.. భారత్ కు నష్టం జరిగినట్లు ఒక్క ఫోటో కూడా లేదని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు. భారత్ కు చెందిన ఆయుధ స్థావరాలపైనా మన సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే సవాల్ విసిరారు.

ఇదే సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయని చెప్పిన దోవల్... పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా అడ్డుకున్నట్లు తెలిపారు.

కాగా... జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ మద్దతుతో జరిగిన ఉగ్రవాద దాడిలో బైసరన్ లోయలోని 25 మంది పర్యాటకు, ఒక స్థానికుడు మరణించిన సంగతి తెలిసిందే. దీంతో... దీనికి ప్రతీకారంగా మే 7న భారత ఆపరేషన్ సిందూర్ అంటూ ప్రతీకార దాడి చేసింది. 23 నిమిషాల ఈ మెరుపుదాడితో పాక్ లోని ఉగ్రవాదులు వణికిపోయారు. ఈ సమయంలో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది కీలక ఉగ్రవాద స్థావరాలపై భారత వైమానిక దళం దాడులు చేసింది. వాటిలో బహావల్ పూర్ లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, మురిడ్కేలోని లష్కరే తోయిబా కీలక స్థావరం ఉన్నాయి. ఈ దాడిలో సుమారు 100 మంది వరకూ ఉగ్రవాదులు మరణించినట్లు చెబుతున్నారు!దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ డ్రోన్, క్షిపణి దాడులతో భారత్ పై ఎదురుదాడికి ప్రయత్నించింది. అయితే వాటన్నింటినీ భారతదేశ గగనతల రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పాక్ దాడుల్లో భారత్ కు నష్టం వాటిల్లిందంటూ విదేశీ మీడియా చేస్తోన్న ప్రచారంపై అజిత్ దోవల్ స్పందించారు. పగిలిన గాజు ముక్కైనా చూపించాలని సవాల్ విసిరారు.

# మర్డర్ కి కారణం ఈ వీడియోనేనా?



గురుగ్రామ్‌లో టెన్నిస్ క్రీడాకారిణి రాధికా యాదవ్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అత్యంత దారుణంగా... ఆమె సొంత తండ్రి దీపక్ యాదవ్ చేతిలోనే మరణించడం ప్రజలను షాక్‌కు గురి చేసింది. ఈ సంఘటన వెనుక అసలు కారణం ఏంటన్న దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నా... తాజాగా వెలుగులోకి వస్తున్న వివరాలు విషాదానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**హత్యకు దారితీసిన 'వీడియో' వివాదం?**

రాధికా ఓ యువకుడితో కలిసి తీసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఇంట్లో గొడవలు మొదలయ్యాయని సమాచారం. అదే సమయంలో ఆమె ఎక్కువగా రీల్స్ చేయడం, సోషల్ మీడియాలో ఎక్కువగా సమయాన్ని గడపడం, ఆర్థికంగా స్వతంత్రంగా మారడం తండ్రికి ఇష్టం లేకపోయినట్లు చెబుతున్నారు. ఆ వీడియో ఇంట్లో పరువును దిగజార్చిందని దీపక్ భావించి కుమార్తెపై కోపాన్ని పెంచుకున్నట్టు తెలుస్తోంది. ఇది చివరికి ఈ దారుణానికి దారితీసిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**సంపాదన కాదు.. పరువే ప్రధాన కారణమా?**

రాధిక సంపాదిస్తున్న డబ్బు చూసి అసూయపడ్డ తండ్రే ఆమెను చంపాడన్న వాదన మొదట ప్రచారంలోకి వచ్చింది. కానీ, దీపక్ యాదవ్ నెలకు రూ. 17 లక్షల వరకు సంపాదిస్తున్నాడని, విలాసవంతమైన ఫామ్ హౌస్‌లు, అనేక ఆస్తులు ఉన్నాయన్న నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆర్థిక అంశం కాకుండా, పరువు, వ్యక్తిగత కోపం, కుటుంబంలో ఉన్న భిన్నాభిప్రాయాలే ఈ దారుణ హత్యకు దారి తీసినవని నిపుణులు భావిస్తున్నారు. పితృస్వామ్య భావజాలం, ఆధునిక భావాలున్న యువతి స్వాతంత్ర్యం పట్ల అసహనం ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని పలువురు విశ్లేషిస్తున్నారు.

**హత్య అనంతరం తల్లిదండ్రుల వైఖరి**

హత్య జరిగిన సమయంలో ఇంట్లోనే ఉన్నప్పటికీ.. కుటుంబ సభ్యుల్లో ఎవరూ కూడా తక్షణ స్పందన చూపించలేదు. రాధిక తల్లి మంజు యాదవ్ పోలీసులు ప్రశ్నించగానే జ్వరమొచ్చిందని, తెలియదని చెప్పి నోరు విప్పేందుకు నిరాకరించింది. దీపక్ యాదవ్ మాత్రం తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. అతని వద్ద లైసెన్స్ 32 బోర్ రివాల్వర్ ఉండటం, అలాగే మానసిక స్థితిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. తల్లి మౌనం వెనుక ఉన్న కారణాలు కూడా మిస్టరీగా మారాయి.

**రాష్ట్ర స్థాయి క్రీడాకారిణి.. దారుణాంతం**

రాధికా యాదవ్ రాష్ట్ర స్థాయిలో పలు టోర్నమెంట్లలో మెడల్స్ సాధించిన క్రీడాకారిణి. ఆమె విజయాలు కుటుంబానికి గర్వకారణంగా ఉండే సమయంలో ఇలా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికర విషయం. వంటగదిలో బ్రేక్ ఫాస్ట్ తయారు చేస్తుండగా తండ్రి వెనక నుంచి ఐదు రౌండ్లు కాల్పులు జరపడం ఘటన తీవ్రతను, ఉద్దేశపూర్వకతను స్పష్టం చేస్తుంది. ఆమె క్రీడా రంగంలో సాధించిన విజయాలను చూసి గర్వపడాల్సిన తండ్రే ఇలా అత్యంత దారుణంగా ఆమెను హతమార్చడం అందరినీ కలచివేస్తోంది.

ఇంత ఆర్థికంగా బలమైన కుటుంబంలో, ముద్దుల కూతుర్ని ప్రేమించిన తండ్రి నుంచి అలాంటి దారుణ చర్య రావడం సమాజాన్ని ఆలోచనలో పడేసింది. ఒక యువతి స్వతంత్రంగా జీవించాలనే కోరికకు అడ్డుగా 'పరువు' అనే భ్రాంతి నిలవడమా? అన్న ప్రశ్న ప్రస్తుతం నలుమూలల నుంచీ వినిపిస్తోంది. ఈ ఘటన మహిళా భద్రత, కుటుంబ వ్యవస్థలో భావోద్వేగాల పాత్రపై సమాజం మళ్ళీ ఆలోచించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆధునిక సమాజంలోనూ పరువు పేరుతో జరిగే నేరాలు, ముఖ్యంగా కుటుంబసభ్యుల చేత జరిగే హింసపై తీవ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

# మంత్రులూ ఇక రోజులు లెక్క పెట్టుకోండి.. చాలా టైం చూశా

మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంత్రి పదవి చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ ఇంకా మంత్రుల పనితీరును మార్చుకోకుంటే ఎలా అని ప్రశ్నించారు. అసలు మంత్రులు ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఉందని అసహనం వ్యక్తం చేశారు. విపక్షాలు చేస్తున్న విమర్శలకు సరైన కౌంటర్ ఇవ్వడంలో కూడా మంత్రులు విఫలమవుతున్నారని, వైసీపీ నేతలు మహిళ ఎమ్మెల్యేలను కించపర్చే విధంగా మాట్లాడినా స్పందించకుండా మౌనం పాటించడమేంటని కటువుగానే ప్రశ్నించారు. మీ స్థానంలో కొత్త వారు వస్తారని కూడా చంద్రబాబు హెచ్చరించారు.

**1995 నాటి సీఎంను చూస్తారని...**

ఇక తనలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని, ఇప్పటి వరకూ పనితీరును మార్చుకుంటారేమోనని వెయిట్ చేశానని, కానీ కనీసం విపక్షాల విమర్శలకు సమాధానం చెప్పడంలో కానీ, ప్రభుత్వం ఏడాదిగా చేస్తున్న మంచి పనులను, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంలో కానీ ఫెయిలయ్యారని మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. గతంలో కాంగ్రెస్ తో పోరాటం అంటే సబ్జెక్ట్ పైనే ఉండేదని, ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని, ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు కౌంటర్ ఇవ్వగలిగేతే మనగలుగుతామని గుర్తుంచుకోవాలని చంద్రబాబు సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చినట్లుతెలిసింది. కొత్త వారిని మంత్రులుగా తీసుకు రావడం తనకు క్షణాల్లో పని అని, కానీ ఆ పరిస్థితి కొందరు తెచ్చుకునేలా ఉన్నారని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**వ్యవసాయశాఖపై...**

సరిగా తమకు అప్పగించిన శాఖలపై కనీసం సమీక్షలు నిర్వహించడం లేదని, కొందరు జిల్లాల పర్యటనలకు కూడా వెళ్లడం లేదని ఫైర్ అయ్యారు. విపక్ష నేత జగన్ మిర్చి, పొగాకు ఈరోజు మామిడి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిందంటూ రోడ్డెక్కుతుంటే ఒక్కరూ మాట్లాడలేరా? ప్రభుత్వం రైతుల కోసం చేసిన పనిని ప్రజలకు వివరించలేరా? అని గట్టిగానే నిలదీసినట్లు తెలిసింది. వ్యవసాయ శాఖపైనే ఎక్కువగా విపక్షాలు విమర్శలు చేస్తున్నారని, ప్రతి ఒక్క మంత్రి సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మంత్రులు పార్టీ కార్యకర్తలకు, నాయకులకు గౌరవం ఇవ్వాలని కూడా చంద్రబాబు అన్నారు. అలా చేయకుండా ఉంటే మంత్రులను కేబినెట్ నుంచి తొలగిస్తానని గట్టిగానే హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది.





# ఎండలు పెరిగిపోతున్నాయ్.. ఏసీ లేకున్నా ఇంటిని చల్లగా ఉంచుకోండిలా..!


కొన్నేళ్లుగా ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోతున్నాయి. వాతావరణంలో వేడి బాగా పెరుగుతోంది. దాని నుంచి ఉపశమనం పొందడానికి ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు ఉపయోగించాల్సిందే. వాటిని కొనడానికి అయ్యే ఖర్చుతోపాటు వాటి నిర్వహణ, విద్యుత్ ఖర్చు కూడా భరించాల్సిందే. అంతేకాదు పేదలు, మధ్య తరగతి వారు ఏసీలు, మంచి కూలర్లు కొనలేరు. ఏవైనా సాధారణ, తక్కువ ధరలో దొరికే అన్ బ్రాండెడ్ కూలర్లు మాత్రమే కొంటుంటారు. తద్వారా తగిన చల్లదనం ఉండదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్దగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండానే.. మన ఇంటిని చల్లగా ఉంచుకోవచ్చు. వాటి వల్ల ఇంట్లో చల్లదనంతోపాటు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటి వినియోగం కూడా తగ్గుతుంది. మరి అవేమిటో తెలుసుకుందామా..?



**పైకప్పుపై కోటింగ్, టైల్స్...**

ఒకే అంతస్తు ఉండే వ్యక్తిగత (ఇండివిద్యుయల్) ఇళ్లు, అపార్ట్ మెంట్లలో అన్నింటికన్నా పై అంతస్తులో ఉండే ఫ్లాట్ల సీలింగ్ పైకి ఎండ నేరుగా పడుతుంది. అందువల్ల పైకప్పు (సీలింగ్) బాగా వేడెక్కి ఆ వేడి ఇంట్లోకి వస్తుంది. ముఖ్యంగా ఇలా పైకప్పు వేడెక్కి ఉన్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వినియోగించడం వల్ల ఫ్యాన్ పైకప్పు వేడిని గదిలోకి విడుదల చేసి.. వేడి మరింత పెరుగుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే పైకప్పు పైన నేరుగా ఎండ పడే ప్రాంతంలో కూల్ సిమెంట్ కోటింగ్ లేదా రిఫ్లెక్టివ్ కోటింగ్ వేయించాలి.

కూల్ సిమెంట్ కోటింగ్ అంటే ఒక రకం క్రిస్టల్స్ కలిపి ఉన్న పొడి, సాధారణ సిమెంటు మిశ్రమం. తెలుపు రంగులో ఉండే ఈ మిశ్రమం సూర్యరశ్మిని ఏమాత్రం సంగ్రహించకుండా పరావర్తనం చెందిస్తుంది. అందువల్ల పైకప్పు వేడెక్కదు. ఇంటి లోపల చల్లగా ఉంటుంది. కూల్ సిమెంట్ మిశ్రమం కాకుండా కేవలం తెలుపు రంగులో ఉండే సాధారణ రిఫ్లెక్టివ్ కోటింగ్ లు కూడా లభిస్తాయి. వాటి వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. తెలుపు రంగుకు ఉండే పరావర్తన గుణం వల్ల పైకప్పు తక్కువగా వేడవుతుంది. ఇంటి లోపలి వైపు సీలింగ్ కు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో కోటింగ్ వేయిస్తే పైకప్పు వేడి ఇంట్లోకి ప్రవేశించకుండా ఉంటుంది.



ఇంట్లో పైకప్పుకు కొంచెం కిందుగా థర్మాకోల్ తో ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల కూడా ఇంట్లో చల్లదనం నెలకొంటుంది. ముఖ్యంగా ఆఫీసులు, చిన్న చిన్న కార్యాలయాల్లో ఇవి ఎక్కువ ఉపయుక్తంగా ఉంటాయి.

డాబా పైన నేరుగా వదిలేయకుండా.. మొజాయిక్ టైల్స్ వంటివి వేయిస్తే కూడా పైకప్పు వేడవకుండా ఉంటుంది. దీనివల్ల ఇంట్లో చల్లగా ఉంటుంది.

**తెర చాపలతో ఎంతో ప్రయోజనం**

ఇంట్లో కిటికీలు, తలుపుల వద్ద తెర చాపలను, నారతో తయారయ్యే చాపలను అమర్చుకోవడం వల్ల ఇంట్లోకి వేడి గాలి రాకుండా ఉంటుంది. ఈ చాపలు వేడిని అడ్డుకుంటాయి. దాంతో ఇంట్లోకి చల్లటి గాలి వీస్తుంది. ముఖ్యంగా ఇంట్లోకి గాలి వీచే దిక్కుల్లో ఉన్న కిటికీలు, తలుపుల వద్ద తెరచాపలు ఏర్పాటు చేసి, వాటిని తరచూ కొంత నీటితో తడుపుతూ ఉండడం వల్ల ఇంటి లోపలి ఉష్ణోగ్రత ఏకంగా నాలుగైదు డిగ్రీలు తగ్గే అవకాశం ఉంటుంది. తెరచాపలే కాకుండా కూలర్లలో వినియోగించే తరహా గడ్డి చాపలు, మ్యాట్ లు కూడా లభిస్తాయి. అవి నీటిని ఎక్కువ సేపు పట్టి ఉంచుతాయి. దీంతో ఎక్కువ సేపు చల్లదనం ఉంటుంది. తెర చాపలు, మ్యాట్ ల వంటివి లేకపోతే కాస్త మందమైన బెడ్ షీట్లు, పెద్ద సైజు టవల్స్ వంటివి కూడా నీటితో తడిపి తలుపులు, కిటికీల వద్ద కట్టుకోవచ్చు.

**మొక్కలు పెంచితే ఎన్నో ప్రయోజనాలు**

ఇంటి చుట్టూ ప్రదేశం ఉంటే మొక్కలు పెంచడం వల్ల చల్లదనం నెలకొంటుంది. అపార్ట్ మెంట్లు అయితే బాల్కనీలో కుండీలు పెట్టుకుని.. వాటిలో మొక్కలు పెంచొచ్చు. ముఖ్యంగా తీగ మొక్కలు పెంచడం వల్ల అవి ఎక్కువ వైశాల్యం విస్తరించి, చల్లదనాన్ని ఇవ్వగలుగుతాయి. ఇక ఇండివిద్యువల్ ఇల్లు అయి ఉండి.. ఇంటి చుట్టూగానీ, ముందు, వెనుకగానీ ఖాళీ స్థలం ఉంటే చెట్లు పెంచడం ఎంతో మంచిది. వాటి వల్ల అన్ని కాలాల్లోనూ ప్రయోజనం ఉంటుంది.

ఇంటి పైకప్పుపై చిన్నపాటి తోటను పెంచడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. దీనినే రూఫ్ టాప్ గార్డెన్ అంటారు. డాబాపై వీలైనంత వరకు గార్డెన్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల పైకప్పు వేడెక్కకుండా.. ఇల్లు చల్లగా ఉంటుంది. అంతేగాకుండా మనకు కావాల్సిన కూరగాయలు, పూలు వంటివీ మనమే పండించుకున్నట్లూ ఉంటుంది.

మొక్కలు, చెట్లు ఉన్న ఇళ్లు, పరిసరాల్లో.. చుట్టూ ఉన్న ప్రాంతాల కంటే రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.

**ఈ జాగ్రత్తలు చేపడితే మంచి చల్లదనం**

సీలింగ్ వేడెక్కి ఉన్నప్పుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్లను వినియోగించకుండా.. టేబుల్/పెడస్టల్ ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటిని చల్లదనం కోసం వినియోగించడం బెటర్. గదిలో నేలను నీటితో కడగడం వల్ల ఆ నీరు మెల్లగా ఆవిరవుతూ గదిలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. రెండు పూటలా ఇలా చేయడం వల్ల చల్లగా ఉంటుంది.

ఇంట్లో అవసరం లేనప్పుడు లైట్లు ఆర్పేయడం, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆఫ్ చేయడం మంచిది. లేకుంటే ఆ పరికరాలు నడుస్తున్నంత సేపూ వేడి వెలువడుతూనే ఉంటుంది. దీంతో ఇంట్లో ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. అంతేకాదు ఎలక్ట్రానిక్ పరికరాలను ఆఫ్ చేయడం వల్ల విద్యుత్ బిల్లు కూడా తగ్గుతుంది. ఇంట్లో నేరుగా ఎండ పడని దిశల్లో ఉన్న కిటికీలు, తలుపులు తెరిచి ఉంచడం వల్ల ఇంట్లోకి గాలి ప్రవాహం పెరుగుతుంది. దానివల్ల కూడా చల్లదనం కలుగుతుంది. ఇదే సమయంలో ఎండ పడే దిశల్లో ఉన్న కిటికీలను మూసివేయడం, వీలైతే ఆ కిటికీలకు బయటివైపు నుంచి కర్టెన్లు వంటివి ఏవైనా అడ్డుగా పెట్టడం మంచిది. సాయంత్రం కాగానే కిటికీలను తెరిచి ఉంచాలి. అందువల్ల ఇంట్లోని వేడి బయటికి వెళ్లిపోయి.. చల్లగాలి లోపలికి వస్తుంది. వేసవి సమయంలో ఇంటి పైకప్పుపై, బయటి గోడలకు తెలుపు రంగు వేయించడం వల్ల ఇంట్లో చల్లదనం ఉంటుంది. ఇక ఇంట్లో ఎక్కువ వేడిని ఉత్పత్తి అయ్యేది వంట గదిలోనే. వంట గదిలోని వేడి బయటికి వెళ్లిపోయేలా వంట గదికి వెంటిలేటర్ ఉండేలా చూసుకోవాలి. ఈ వెంటిలేటర్లకు ఎగ్జాస్టింగ్ ఫ్యాన్లు అమర్చుకోవాలి. లేకుంటే వంట గదిలోని వేడి ఇంట్లో నిండిపోతుంది.

**మంచు గడ్డలు, నీటితో మ్యాజిక్..**

ఏసీ లేకున్నా.. ఇంట్లోని ఏదైనా గదిలో బాగా చల్లదనం కావాలనుకుంటే మంచు గడ్డలు, చల్లని నీటితో సులువుగా వేడిని తగ్గించుకోవచ్చు. ఫ్రిజ్ లోంచి తీసిన ఐస్ క్యూబ్ లను గానీ, చల్లటి నీటినిగానీ ఏదైనా వెడల్పాటి పాత్రలో పెట్టి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా అమర్చాలి. కొద్దిసేపటిలోనే గదిలో ఉష్ణోగ్రత బాగా తగ్గిపోవడం గమనించవచ్చు. అయితే ఆ గదిలోకి బయటి నుంచి వేడి గాలి రాకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. అప్పుడు చల్లదనం ఎక్కువ సేపు ఉంటుంది.

మంచు లేకపోయినా సరే కేవలం సాధారణ నీటిని వెడల్పాటి పాత్రలో పోసి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా పెట్టినా కూడా ఆ గదిలో రెండు మూడు డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు.

**శరీరాన్నీ చల్లగా ఉంచుకోండి**

మనం ఇంటిని చల్లగా ఉంచుకునేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. మన శరీరం వేడిగా ఉంటే ప్రయోజనం ఉండదు. అటు ఇంటిని చల్లగా ఉంచుకునే పని చేస్తూనే.. శరీరాన్ని చల్లబరిచేందుకు చల్లటి నీళ్లు, నిమ్మరసం, జ్యూస్ ల వంటివి తాగడం బెటర్. దీంతోపాటు రుమాలు వంటి దానికి చల్లటి నీటిలో తడిపి.. శరీరంలో రక్త ప్రసరణ చాలా ఎక్కువగా ఉండే మణికట్టు, మెడ వంటి ప్రాంతాల్లో పెట్టుకోవడం ద్వారా శరీరం చల్లబడుతుంది.

ముఖ్యంగా ఎండాకాలంలో లేత రంగు కాటన్ వస్త్రాలు ధరించడం మేలు. అంతేగాకుండా వస్త్రాలు కొంచెం వదులుగా కూడా ఉండేలా చూసుకోవాలి. కాటన్ వస్త్రాల వల్ల గాలి బాగా ఆడి, చెమట ఆరిపోతుంది. తద్వారా శరీరం చల్లగా ఉంటుంది. ఎండాకాలంలో చెమట ఎక్కువగా పట్టడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గిపోతుంది. ఇది ప్రమాదకర పర్యవసానాలకు దారితీస్తుంది. అందువల్ల నీరు ఎక్కువగా తాగాలి. తగినంత నీరు శరీరానికి అందితే.. చెమట కూడా ఎక్కువగా పట్టి శరీరం చల్లగా ఉంటుంది.

రాత్రి పడుకునేందుకు కూడా బెడ్ పై కాటన్ దుప్పట్లను, తలగడలకు కాటన్ తొడుగులకు వేయడం వల్ల చల్లటి అనుభూతి ఉంటుంది.

బాగా వేడిగా అనిపించినప్పుడుగానీ, రాత్రి నిద్రపోయే ముందుగానీ తల స్నానం చేయడం బెటర్. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గిపోయి.. ఒకటి రెండు గంటల వరకు హాయిగా ఉంటుంది. నిద్రపోయే ముందు స్నానం చేయడం వల్ల శరీరం చల్లబడడంతోపాటు నిద్ర కూడా బాగా పడుతుంది.

**త్వరలో అందుబాటులోకి కొత్త తరహా పాలిమర్**

ఎండల నుంచి రక్షణ కల్పించి ఇంట్లో చల్లదనాన్ని కలిగించేలా ఇటీవలే శాస్త్రవేత్తలు కొత్త తరహా పాలిమర్ ను అభివృద్ధి చేశారు. అది సూర్యరశ్మిని చాలా వరకు పరావర్తనం చెందించే ఈ పాలిమర్ ధర కూడా తక్కువే ఉంటుందని చెబుతున్నారు. ఇళ్లు, వాణిజ్య సముదాయాలు సహా అన్ని చోట్లా ఈ పాలిమర్ పొరను వినియోగించుకోవచ్చు.

# కొత్త పెళ్లి కొడుకు ఇబ్బంది పడకుండా ఇంటిపక్కనే!



ఇటీవలే అక్కినేని అఖిల్ ధాంపత్య జీవితంలో కి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ముంబైకి చెందిన జైనబ్ రవ్జీని వివాహం చేసుకుని ఓ ఇంటి వాడయ్యాడు. వివాహం ఎంతో నిరాడంబరంగా జరిగింది. అక్కి నేని కుటుంబం తమ ఇంట్లోనే వివాహం జరిపించింది. అటుపై అఖిల్-జైనబ్ దంపతులు కొన్ని రోజుల పాటు హనీమూన్ కి వెళ్లి తిరిగొ చ్చారు. అనంతరం అఖిల్ పెద్దగా గ్యాప్ తీసుకోకుండాని సినిమా షూటింగ్ షురూ చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అఖిల్ హీరోగా లెనిన్ చిత్రం తె రకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ షూటింగ్ కూడా అన్నపూర్ణ స్టూడియో లోనే జరగడం విశేషం. అఖిల్ విదేశాల నుంచి తిరిగొచ్చిన తర్వాత పెద్దగా మరోచోటకి ప్రయాణం చేయకుండానే సొంత స్టూడియోలోనే షూటింగ్ జరగడంతో హాజరవుతున్నాడు. ఇప్పటికే షూటింగ్ కొంత భాగం పూర్తయిన సంగతి తెలిసిందే. ఇంతలోనే పెళ్లికి ముహూర్తం పెట్టడంతో కొన్ని రోజులగా ఆ పనుల్లోనే పడిపోయాడు.దీంతో - లెనిన్ - షూటింగ్ అకిల్ ఏకుండా జరుగుతుంది.ఈ సమయంలో అఖిల్ లేని సన్నివేశాలు చిత్రీక రించారు. తాజా షెడ్యూల్ లో అఖిల్ పాల్గొనడంతో షూటింగ్ వేగం పుంజుకుంది. వీలైనంత త్వరగా ఈ షెడ్యూల్ పూర్తి చేయాలని చూస్తున్నారు.

అటుపై విదేశాల్లో కొంత పార్ట్ షూట్ చేయాల్సి ఉందిట. దానికి సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.

ఈ సినిమా అనంతరం అఖిల్ మరో భారీ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఓ స్టార్ డైరెక్టర్ నే రంగంలోకి దించుతున్నట్లు అక్కినేని కాంపౌండ్ వర్గాల నుంచి లీకైంది. పెళ్లైన నేపథ్యంలో ఆ సెంటిమెంట్ కూడా కలిసొస్తుందని అకిల్ కాన్ఫిడెంట్ గా ముందుకెళ్తున్నట్లు



ప్రియాంక జవాల్కర్ వీకెండ్ మూడ్ క్యాజువల్ క్లిక్‌లతో నిండిపోయింది



ఇనాయా సుల్తానా ప్రకాశవం తమైన పసుపు చీరలో కొత్త చిత్రాన్ని షేర్ చేసింది

# సాయి పల్లవి బాలీవుడ్ డెబ్యూకి డేట్ ఫిక్స్

తన యాక్టింగ్ తో ప్రతీ ఒక్కరినీ మెప్పించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు హీరోయిన్ సాయి పల్లవి. సాయి పల్లవి ఒక పాత్రను ఒప్పుకున్నారంటే ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసి మరీ నటిస్తారు. అందుకే ఇప్పటివరకు సాయి పల్లవి ఎప్పుడూ నటిగా ఫ్లాప్ అవలేదు. ఆమె నటించిన సినిమాలు ఫ్లాపైనా ఆ సినిమాల్లో సాయి పల్లవి యాక్టింగ్ మాత్రం అందరినీ ఆకట్టుకుంటూ ఉంటుంది.

ఆల్రెడీ సౌత్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న సాయి పల్లవి ఇప్పుడు బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇస్తున్నారు. అందులో భాగంగానే సునీల్ పాండే దర్శకత్వం వహించిన ఏక్ దిన్ అనే రొమాంటిక్ డ్రామాలో నటిస్తున్నారు. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ సరసన సాయి పల్లవి నటించనున్నారు. ఈ సినిమాతోనే సాయి పల్లవి బాలీవుడ్ డెబ్యూ చేస్తున్నారు.

అయితే ఇప్పుడు ఏక్ దిన్ కు సంబంధించిన రిలీజ్ డేట్ ను మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. నవంబర్ 7న ఏక్ దిన్ థియేటర్లలో రిలీజ్ కానుందని చిత్ర యూనిట్ అధికారికంగా తెలిపింది. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు మన్సూర్ ఖాన్ కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. జునైద్ ఖాన్ గతంలో నటించిన మహారాజ్, లవ్ యాపా సినిమాలు అనుకున్న ఫలితాల్ని ఇవ్వకపోవడంతో ఈ సినిమాపైనే జునైద్ తన ఆశలన్నింటినీ పెట్టుకున్నారు.

ఈ సినిమాతో పాటూ సాయి పల్లవి బాలీవుడ్ లో మరో సినిమా కూడా చేస్తున్నారు. అదే రామాయణ. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రామాయణలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా



రూపొందుతున్న రామాయణ రెండు భాగాలుగా రానుండగా మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి రిలీజ్ కానున్నాయి.

# శృతి హాసన్ ఫ్యాన్స్‌కి బిగ్ బ్యాడ్ న్యూస్

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలు శృతి హాసన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. సాధారణంగా స్టార్ కిడ్స్ అంటే సినిమాల ఎంపిక విషయంలో, ఏం చేసినా కాస్త ఆచితూచి వ్యవహరిస్తూ ఉంటారు. కానీ శృతి హాసన్ అలా ఉండదని, తానో పెద్ద స్టార్ కిడ్ అయినప్పటికీ చాలా సింపుల్‌గా, బోల్డ్‌గా ఉంటుందని అంటారు. తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో నటించి పాన్ ఇండియా హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న శృతి హాసన్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తన అందమైన ఫోటోలను మొదలుకుని ఎన్నో రకాల బోల్డ్ కామెంట్స్, స్టేట్‌మెంట్స్ షేర్ చేస్తూ ఉండేది. శృతి హాసన్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా పాతిక మిలియన్‌ల మంది ఫాలో అవుతూ ఉంటారు. రెగ్యులర్‌గా శృతిహాసన్ షేర్ చేసే పోస్ట్ ల కారణంగా ఆమెను ఫాలో అయ్యే వారి సంఖ్య భారీగా ఉంది. కేవలం ఇన్‌స్టాలో మాత్రమే కాకుండా ఈమెకు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ పైనా పెద్ద ఎత్తున ఫాలోవర్స్ ఉన్నారు. వారందరికీ ఇప్పుడు పెద్ద బ్యాడ్



న్యూస్. అందేంటంటే తాను కొన్నాళ్ల పాటు సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొంది. సోషల్ మీడియాకి దూరంగా ఉండటం వల్ల ప్రశాంతంగా ఉండవచ్చని భావిస్తున్నట్లు శృతి హాసన్ తన పోస్ట్‌లో పేర్కొంది. రీ ఎంట్రీ విషయమై ఆమె క్లారిటీ ఇవ్వలేదు. సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల సైలెన్స్‌ను ఎంజాయ్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. అంతే కాకుండా సెలబ్రిటీలు సోషల్ మీడియాను వదిలి ఉండలేరు అని వచ్చే విమర్శను తిప్పి కొట్టేందుకు శృతి హాసన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి శృతి హాసన్ కొన్నాళ్ల పాటు సోషల్ మీడియాలో కనిపించే అవకాశం లేదు. దాంతో ఆమె జీవితంలో ఏం జరుగుతుంది అనే విషయాలు తెలియడం కష్టం. గతంలో రెండు సార్లు ప్రేమలో విఫలం అయిన శృతి హాసన్ మూడో సారి ప్రేమలో పడటం వల్లే ఈ నిర్ణయానికి వచ్చిందంటూ కొన్ని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆ విషయమై శృతి నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

ఇక శృతి హాసన్ సినిమాల విషయానికి వస్తే వచ్చే నెలలో ఈమె నటించిన రజనీకాంత్ 'కూలీ' సినిమా విడుదల కాబోతుంది. ఆ సమయంలో కూలీ సినిమా ప్రమోషన్స్‌కు శృతి హాసన్ హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అప్పుడు ఏమైనా ఈమె తన సోషల్ మీడియా వైరాగ్యం గురించి స్పందిస్తుందా అనేది చూడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో సెలబ్రిటీలు ముఖ్యంగా హీరోయిన్స్ సోషల్ మీడియాకు దూరంగా ఉండటం అంటే కెరీర్ పై ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శృతి హాసన్ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో ఆమె కెరీర్‌పై శ్రద్ధ తగ్గించిందా అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. శృతి ఫ్యాన్స్ మాత్రం ఆమె రీ ఎంట్రీ వెంటనే ఉండాలని కోరుకుంటున్నారు.